ముక్కోటి ఏకాదశికి ఆలయాలు ముస్తాబు



చిన్నమండెం: విద్యుత్ వెలుగుల్లో శ్రీ దశావతార వేంకటేశ్వరస్వామి ఆలయం

సుండుపల్లె/చిన్నమండెం : ముక్కోటి ఏకాదశికి వైష్ణవ ఆలయాలు ముస్తాబయ్యాయి. సుండుపల్లె మండలం ముడుంపాడు గ్రామం ఆరోగ్యపురంలో వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి, చిన్నమండెం మండలం చాకిబండ గ్రామంలో వెలసిన శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయాలను విశేషంగా అలంకరించారు. వేకువజాము నుంచే ఉత్తర ద్వారం గుండా భక్తులను ఆలయంలోకి ప్రవేశింపజేసి స్వామి వార్లను దర్శించుకోనున్నట్లు ఆయా ఆలయాల కమిటీలు తెలియజేశాయి.

వడ్డె ఓబన్న జయంతిని జయప్రదం చేయండి

రాయచోటి టౌన్ : మొదటితర స్వాతంత్ర్య సమర యోధుడు, రేనాటి యుద్ధవీరుడు వడ్డె ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా ప్రతి యేటా నిర్వహించాలని జీఓ ఎంఎస్ నెంబరు 5ను విడుదల చేయడంపై వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ జీవానందం హర్షం వ్యక్తం చేశారు. గురువారం రాయచోటిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర్ల పౌరుషానికి, పోరాటానికి, సాహసానికి చిహ్నమైన వడ్డె ఓబన్న జయంతిని (జనవరి11న) జరుపుకోవాలని గెజిట్‌లో పొందుపరచడం ద్వారా వడ్డెర్లను గుర్తించి గౌరవించారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

నూతన నియామకం



జిల్లా నరేష్‌కుమార్

రాజంపేట : వైఎస్సార్ సీపీ అనుబంధ సంస్థ వలంటీర్ విభాగం జిల్లా అధ్యక్షులుగా రాజంపేటకు చెందిన బిల్లా నరేష్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియామకానికి సంబంధించిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా బిల్లా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడిగా నవీన్



సనిశెట్టి నవీన్‌కుమార్

రాజంపేట టౌన్ : వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడిగా రాజంపేట పట్టణానికి చెందిన కౌన్సిలర్ సనిశెట్టి నవీన్‌కుమార్ నియమితులయ్యారు. ఈ విషయాన్ని గురువారం ఆయన ఇక్కడి విలేకరులకు తెలిపారు. పార్టీ పెద్దలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన పదవికి న్యాయం చేయడంతోపాటు పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని చెప్పారు.

సోషల్ మీడియా కన్వీనర్‌గా నరేష్ స్వామి

వీరబల్లి : అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడిగా వీరబల్లి మండలానికి చెందిన ముకుందాపురం నరేష్ స్వామిని నియమించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డికి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్‌రెడ్డికి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకానాథరెడ్డికి, గాలివీటి వీరనాగిరెడ్డిలకు నరేష్ కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా ప్రధాన కార్యదర్శికి సన్మానం



చిన్న వెంగల్‌రెడ్డిని సన్మానిస్తున్న అజయ్‌రెడ్డి

పెనగలూరు : వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన దేపూరు చిన్నవెంగల్ రెడ్డిని గురువారం ఘనంగా సన్మానం చేశారు. రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ మాజీ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్ రెడ్డిల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగుజాడల్లో నడుచుకోవాలని పేర్కొన్నారు.

సమస్యలపై దృష్టి సారించాలి

పెనగలూరు : మండలంలోని ప్రధాన సమస్యలపై అధికారులు, పాలకులు దృష్టి సారించాలని మండల వైస్ ప్రెసిడెంట్ కొండూరు విజయ్ రెడ్డి అన్నారు. గురువారం మండల అధ్యక్షురాలు సౌందర్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీమీ పంచాయతీలలోని సమస్యలపై అధికారులు, పాలకులు దృష్టి పెట్టినట్లైతే ఆ పంచాయతీలు అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు. ఇకపై అధికారులు మండల సమావేశానికి ఆలస్యంగా వస్తే అటువంటి వారికి నోటీసులు జారీ చేయడం జరుగుతుందని ఎంపీడీఓ విజయారావు అన్నారు. పాలకులు వచ్చిన తరువాత అధికారులు ఆలస్యంగా రావడం సబబు కాదని అధికారులకు తెలియజేశారు. సంక్రాంతి సెలవులు ఐదు రోజులు ఉండటంతో సెక్రటరీలు తమకు సంబంధించిన రిపోర్టులు సాయంత్రానికి పూర్తి చేయాలన్నారు. అలా కాకుంటే శనివారం కూడా వచ్చి రిపోర్టులు పూర్తి చేయాలన్నారు. అనంతరం వ్యవసాయశాఖ అధికారి సుబ్రమణ్యం మాట్లాడుతూ వర్షపాతం బాగా తగ్గిందన్నారు. అలానే ప్రతి రైతు కచ్చితంగా ఇ-క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సుబ్బరాయుడు, హరిప్రసాద్ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి

ఆయా మండలాల్లోని పాఠశాలల్లో సంక్రాంతి వేడుకలు ముందస్తుగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో కనిపించారు. ఉపాధ్యాయులతో కలసి భోగి మంటలు వేసి దాని చుట్టూ ఆడిపాడారు. టీచర్లు పండుగ విశిష్టతను తెలియజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అలరించారు.

– సాక్షి, నెట్‌వర్క్



రాయచోటి అర్బన్: కోలాటం ఆడుతున్న విద్యార్థినులు



పెనగలూరు: ఇన్‌ఫాంట్ జీసస్ పాఠశాలలో..



గాలివీడు: సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న మహిళా ఉపాధ్యాయులు



సంబేపల్లె: జెడ్పీహెచ్‌ఎస్‌లో..



చిట్వేలి: భోగి మంటలను వెలిగిస్తున్న ఉపాధ్యాయ బృందం



ఒంటిమిట్ట: పాఠశాలలో గొబ్బెమ్మలతో విద్యార్థినులు



రామాపురంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



రైల్వేకోడూరు అర్బన్: ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో..



నందలూరు: సాంప్రదాయ దుస్తుల్లో ఉపాధ్యాయులు



ఓబులవారిపల్లెలో..

యువతలో చైతన్యం రావాలి



ఎంపీ, మాజీ ఎమ్మెల్యేను కలిసిన యువజన అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి

రైల్వేకోడూరు అర్బన్ : జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో ప్రజా సమస్యల పట్ల యువతలో చైతన్యం వచ్చే విధంగా వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం పని చేయాలని గురువారం ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులుతోపాటు పార్టీ జిల్లా యువజన అధ్యక్షుడు ఎలగచర్ల శివ ప్రసాద్‌రెడ్డి ఎంపీని కలిసి, తన నియామకం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక

చిట్వేలి : ఈనెల 7, 8 తేదీలలో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో చిట్వేలి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు విజేతగా నిలిచారు. టీచర్స్ విభాగం నుంచి జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శివనారాయణ గౌడ్ జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం ప్రధానోపాధ్యాయుడు ఏబీఎస్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న కుమార్ రెడ్డి

పుల్లంపేట : మండలంలోని అనంతయ్యగారిపల్లిలో గురువారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీని ఏర్పాటు చేశారు. కుమార్ రెడ్డి తల్లిదండ్రులు వెంకట శివారెడ్డి, వరలక్ష్మీల జ్ఞాపకార్థం ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

బాధ్యతల స్వీకరణ

సుండుపల్లె : మండల కేంద్రంలోని సుండుపల్లె-1 గ్రామ సచివాలయం నూతన పంచాయతీ కార్యదర్శిగా గురువారం శంకర్ బాధ్యతలు చేపట్టారు.

రీ సర్వేపై అపోహలు వద్దు

రామాపురం : భూమి రీ సర్వే ప్రజలలో అపోహలు, భయాందోళనలు వద్దని రాయచోటి ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. మండలంలో గతంలో జరిగిన రీ సర్వేలో మిగిలిన మూడు రెవెన్యూ గ్రామాలలో తిరిగి రీ సర్వే జరుగుతుందన్నారు. గురువారం రాయచోటి ఆర్డీఓ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. 20వ తేదీ నల్లగుట్టపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో రీ సర్వే ప్రారంభం అవుతుందని చెప్పారు.

చక్కటి చేతిరాత ఉండాలి



చేతిరాతపై సూచనలు ఇస్తున్న ఉపాధ్యాయుడు రవికుమార్‌రెడ్డి

సుండుపల్లె: మండల కేంద్రంలోని వశిష్ఠ హైస్కూల్‌లో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్, చక్కటి చేతి రాతపై అక్షర శిల్పిగా పేరుగాంచిన రవికుమార్ రెడ్డి గురువారం పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యాచరణ ద్వారా విద్యాబోధనలు, మెళకువలను వివరించారు.

ప్రతిభను గుర్తిస్తూ..
విద్యా ప్రమాణాలు పాటిస్తూ..

● అనుభవజ్ఞుల ఉపాధ్యాయులతో బోధన ● డిజిటల్ క్లాసురూంలు ● మానసిక వికాసానికి ప్రత్యేక తరగతులు



డాల్ఫిన్ డేల్ హైస్కూల్

రైల్వేకోడూరు అర్బన్ : కోడూరు పట్టణంలో 1989లో మొదటిసారిగా పంజం సుకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో డాల్ఫిన్ డేల్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌ను ప్రారంభించి ఆనాటి నుంచి నేటి వరకు అంచెలంచెలుగా ఎదుగుతూ మార్కులు, ఉత్తమ ఫలితాలతో రాణిస్తోంది. విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యతోపాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. విద్యాబోధనలో ఇతర రాష్ట్రాల నుంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన అలానే కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ క్లాస్ రూములు విద్యార్థుల కోసం ఏర్పాటు చేశారు. ప్రతి నెల ఐఐటీ, నీట్ పరీక్షలు నిర్వహించి మంచి మార్కులు వచ్చిన వారికి బహుమతులు పంపిణీ చేస్తూ ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా శిక్షకులతో శారీరక, మానసిక వికాసంతోపాటు మేధోశక్తి పెంపొందించడానికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా అన్ని పండుగలు నిర్వహించి విద్యార్థులకు మన సంస్కృతిపై అవగాహన కల్పిస్తున్నారు.

ఉన్నత ప్రమాణాలతో విద్య



డాల్ఫిన్ డేల్ పాఠశాలలో విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించడమే లక్ష్యంగా ఇన్ని సంవత్సరాలు పనిచేస్తున్నాం. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే మా లక్ష్యం. తల్లిదండ్రులు మా సంస్థపైన పెట్టుకున్న నమ్మకాలను నిలుపుకునేలా నిర్ణయాలు తీసుకుంటున్నాం. విద్యారంగంలో వస్తున్న మార్పులకు తగ్గట్టుగా బోధనా శైలిని మార్చుకుంటున్నాం. అలానే విద్యార్థులను క్రీడల్లోనూ ప్రోత్సహిస్తూ వారి నైపుణ్యాలకు పదును పెడుతున్నాం.

– పంజం సుకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్, డాల్ఫిన్ డేల్ స్కూల్